# సంక్షేమ పథకాలు కొనసాగేందుకు బీఆర్ఎస్‌కే ఓటెయ్యండి

## కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు

పాల్వంచ రూరల్, నవంబర్ 28 : ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందాలంటే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరావు కోరారు. మండలంలోని పలు పంచాయతీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వంలో అమలుకాని అత్యధిక సంక్షేమ పథకాలు కేవలం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కొనసాగుతాయని, కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. కారుగుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన వనమాను మహిళలు పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. లక్ష్మీదేవిపల్లి(ఎస్), బసవతారక కాలనీ, కేశవాపురం, బిక్కు తండా, సోములగూడెం, జగన్నాధపురంలో ప్రచారం చేశారు. పెద్దమ్మగుడిలో ఎంపీ వద్దిరాజుతో కలిసి పూజలు చేసి శ్రీకనక దుర్గ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్మూర్తి, జమ్ముల రాజశేఖర్, ఉప సర్పంచ్ వేముల రాజశేఖర్ పాల్గొన్నారు.


పెద్దమ్మగుడిలో పూజలు చేస్తున్న వనమా వెంకటేశ్వరావు


లక్ష్మీదేవిపల్లి(ఎస్)లో ప్రచారంలో పాల్గొన్న వనమా

### ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

పాల్వంచ, నవంబర్ 28 : రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో యువకులు, బీఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. చుంచుపల్లి బైపాస్ రోడ్డు నుంచి పాల్వంచ జాతీయ రహదారిపై పెద్దమ్మతల్లి గుడి వరకు ఈ ర్యాలీ జరిగింది. వనమా వెంకటేశ్వరరావు, ఎడవల్లి కృష్ణ బృందంతో భారీ ఎత్తున ర్యాలీ చేశారు. ర్యాలీలో కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతానికి సంబంధించిన బీఆర్ఎస్ కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేసినందుకు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.


ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో ర్యాలీ


కొత్తగూడెం 3వ వార్డులో బైక్ ర్యాలీ

### 'గడపగడపకు వనమా'లో కౌన్సిలర్లు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 28 : కొత్తగూడెం పట్టణంలో మంగళవారం 'గడపగడపకు వనమా' కార్యక్రమంలో భాగంగా వివిధ వార్డుల్లో కౌన్సిలర్లు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ వనమాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 3వ వార్డులో కౌన్సిలర్ పరమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

### టీబీజీకేఎస్ నాయకుల ప్రచారం

రామవరం, నవంబర్ 28 : సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఉద్యోగులు, అధికారులను కలిసి వనమాను గెలిపించాలని కోరుతూ టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. జీకేవోసీ, పీవీకే 5, జీఎం కార్యాలయం గేట్ వద్ద రజాక్ ఓటర్లతో మాట్లాడారు. సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కులు కాపాడబడాలంటే కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కాపు కృష్ణ, చిలక రాజయ్య, సాగర్, సకినాల సమ్మయ్య, చిరంజీవి, రమాకాంత్, రాజశేఖర్, శ్రీను, ప్రభాకర్, భరత్, కవిరాజు, రెహమాన్ పాల్గొన్నారు.

### పంచాయతీల్లో విస్తృతంగా ప్రచారం

చుంచుపల్లి, నవంబర్ 28 : మండలంలోని ధన్బాద్ పంచాయతీలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. పంచాయతీలోని 5 ఇంక్లైన్, మాయాబజార్ ఏరియాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని, కారు గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సర్పంచ్ బానోత్ రాందాస్, ఉప సర్పంచ్ భూక్యా రవి, వార్డు మెంబర్లు కర్రి అపర్ణ, సరిత, శ్రీజ, హీరామణి, బీఆర్ఎస్ నాయకులు పూల రవీందర్, పిచ్చేటి శ్రీకాంత్, మారపల్లి హరిబాబు, జరిపిటి చిన్ని, కర్రి శేఖర్, కొమరెల్లి అనిల్, నునావత్ రమేశ్, అరికె మంగమ్మ, బైపెల్లి సుభద్ర, పిల్లి శ్రీకాంత్, బిలిపిలి నరేశ్, వెంకన్న, నర్సి, రాములు, కొప్పిశెట్టి బాబ్జి, రాజేష్, టీబీజీకేఎస్ నాయకులు చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, చిరంజీవి, రమాకాంత్, ప్రభాకర్, పోశం శ్రీను, శేఖర్, భరత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి సీపీఐ నాయకురాలు

చుంచుపల్లి మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీ ఆరో వార్డు సభ్యురాలు, ఎస్‌సీబీ నగర్‌కు చెందిన సీపీఐ నాయకురాలు వాంకుడోత్ లక్ష్మి మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆమెకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పెనుబల్లి, ప్రశాంతినగర్ ఎంపీటీసీ భూక్యా రుక్మిణి, మాజీ సర్పంచ్ హలావత్ రుక్మిణి, డాబా నాగేశ్వరరావు, ఏడో వార్డు సభ్యుడు శ్రీకాంత్, గరిమెళ్ల పాడు వెంకన్న, కందుల నాగేశ్వరరావు, టీబీజీకేఎస్ బ్రాంచి సెక్రటరీ భూక్యా భీముడు, నగేశ్, సాయి పవన్, మహేశ్, కిరణ్, బంటి పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds
WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



ప్రచారం చేస్తున్న ఎండీ రజాక్, టీబీజీకేఎస్ నాయకులు


చుంచుపల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎండీ రజాక్

## గిన్నిస్‌వరల్డ్ రికార్డులో డీఏవీ విద్యార్థులు

పాల్వంచ, నవంబర్ 28 : హైదరాబాద్ కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన 600 మంది నృత్య కళాకారులతో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం జానపద నృత్యనీరాజనం జరిగింది. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ డీఏవీ పాఠశాల విద్యార్థులు సాయి మేఘన, అనూజ, స్నేహంకిత, రష్మిశ్రీ, దీక్షిత, మాధురి, శాన్వీ, ప్రశోద, అనురాధ, లాస్య, పూజిత, కీర్తన, తన్మయి, హన్విత, సంయుక్త, వినూత్న, డింపుల్, రోషిణి, కార్తీక్, శ్రీసాయిలు పాల్గొని మెడల్స్ సాధించారు. వీహెచ్‌పీ పాల్వంచ ఈ నెల 26వ తేదీన భజనమందిరం రామాలయంలో నిర్వహించిన మండల స్థాయి భగవద్గీత కంఠస్త పోటీలు నిర్వహించగా డీఏవీ విద్యార్థులు బహుమతులు సాధించారు. వీరిని హెచ్ఎం రామారావు, నాట్యగురువు వెంకటేశ్వర్లు, శశికళ, రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

## సమస్యాత్మక గ్రామాల్లో భారీ బందోబస్తు


మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

జూలూరుపాడు, నవంబర్ 28 : అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 30వ తేదీన ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమస్యాత్మక గ్రామాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. 28వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గుంపులు గుంపులుగా ఎవరూ తిరగవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు అనుమతించరని తెలిపారు. ఎస్సై పురుషోత్తం, ఎస్‌బీ ఏఎస్ఐ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616